PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY
Admn. Office, Rajendranagar, Hyderabad

PRO/195/2018. తేది:24-12-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

# పత్రిక ప్రకటన

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా రూపొందించబడి స్వల్పకాలంలో రైతుస్థాయిలో ఆదరణ పొందిన ఆర్.ఎన్.ఆర్ 15048 (RNR-15048 Telangana Sona) అను మిక్కిలి సన్నగింజ, స్వల్పకాలిక, అధిక దిగుబడినిచ్చు వరి రకము 2015 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే అధికారికంగా విడుదల చేయబడింది. ఈ రకం తెలంగాణ సోన పేరుతో భారత ప్రభుత్వంచే 2016లో నోటిఫై కూడా చేయబడింది. ఈ అధిక దిగుబడినిచ్చు రకము తెలంగాణలోనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా ప్రాచుర్యం పొంది అధిక విస్తీర్ణంలో సాగు చేయబడుతుంది.

ఇటీవల ఒక పత్రికలో ఆర్.ఎన్.ఆర్ రకము హైబ్రిడ్ అని, జన్యుపరమైన లోపాలున్నాయని, వ్యవసాయశాఖ విత్తన చట్టం - 1996 ప్రకారము నిషేధించినట్లు తప్పుడు సమాచారం ప్రచురించి రైతులను తప్పుదోవ పట్టించడం జరిగినది అని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డా॥ఆర్.జగదీశ్వర్ తెలిపారు. RNR- వరి రకాన్ని వ్యవసాయశాఖ నిషేధించలేదని, ఇది తప్పుడు సమాచారమన్నారు. ఈ అవాస్తవ వార్తను సాంఘిక మీడియాలో, వాట్సాప్‌లో దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని తెలిపారు. ఆర్.ఎన్.ఆర్ 15048 అను వరి రకము సాగు చేయడం, అమ్మడం, కొనుగోలు చేయడంలో ఎలాంటి అపోహలు వద్దని, ఈ రకాన్ని సాగుచేసి అధిక లాభాలు ఆర్జించాలని, నీటిఆదా చేసుకోవాలని పేర్కొన్నారు. పత్రికలో వచ్చిన వార్తవల్ల రైతులు ఆందోళనకు గురి కావద్దని సూచించారు.

పౌరసంబంధాల అధికారి